# కావ్య విద్య

స్వయంభువు తన శిష్యులకు కావ్య విద్య ఉపదేశించి, వారిలో కావ్యపురుషుడు అనే సారస్వతేయుడిని ఈ కావ్య విద్యని ముల్లోకాలలో ప్రచారించటానికి నియమించాడు.

కావ్య విద్య పద్ధెనిమిది అధికరణముల మూలాధార విద్య.

- కవి రహస్యము
- ఔక్తికము
- రీతి నిర్ణయము
- అనుప్రాసికము
- చిత్ర యమకములు
- శబ్ద శ్లేషము
- వాస్తవము
- ఔపమ్యము
- అతిశయము
- అర్థ శ్లేషము
- ఉభయాలంకారికము
- వైనోదికము
- రూపక నిరూపణీయము
- రసాధికాంకము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- దోషాధికరణము
- గుణౌపాదానికము
- ఔపనిశదికము

ఈ పై అధికరణాలు అన్నీ కలిపి కావ్య మీమాంస గ్రంథంగా రచింపబడినది

కావ్య పురుషుడు ఒక్కొక్క అధికరణాన్ని ఒక్కొక్క దివ్యస్వరూపుడికి తెలియచెప్పాడు. వీరు ఆ ప్రకారంగా ఆయా శాస్త్రాలను నిర్మించారు. ఇప్పుడు ఆ దివ్య స్వరూపులు ఎవరో చూద్దామా ?

కవి రహస్యము - సహస్రాక్షుడు
ఔక్తికము - ఉక్తి గర్భుడు
రీతి నిర్ణయము - సువర్ణ నాభుడు
అనుప్రాసికము - ప్రచేతనుడు
చిత్ర యమకములు - చిత్రాంగదుడు
శబ్ద శ్లేషము - శేషుడు
వాస్తవము - పులస్త్యుడు
ఔపమ్యము - ఔపకాయనుడు
అతిశయము - పారాశరుడు
అర్ధ శ్లేషము - ఉతథ్యుడు
ఉభయాలంకారికము - కుబేరుడు
వైనోదికము - కామదేవుడు
రూపక నిరూపణీయము - భరతుడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

రసాధికాంకము - నందికేశ్వరుడు
దోషాధికరణము - ధిషణుడు
గుణౌపాదానికము - ఉపమన్యువు
ఔపనిశదికము - కుచుమారుడు

మీకు తెలిసిన ఇతర విశేష వివరాలు పంపించమని విన్నపము.

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com